# మెత్తని పులి

కాటూరు శ్రీమూర్తి
శ్రీ భానుమూర్తి



"వేణీళ్లు పెటావురా ధర్మయ్యా ?" చొక్కా విప్పుకుంటూ అడిగేడు పర్వతాలరావు.

"పెట్టానండి బాబయ్యా..." వినయంగా సమాధానం చెప్పి చొక్కా అందుకుని, దాన్ని లాగే చిలక్కొయ్యకు తగిలించాడు ధర్మయ్య.

కూనిరాగం తీస్తూ బాత్‌రూమ్‌లో కదుగు పెట్టాడు.

చక్కటి సువాసనలు వెదజల్లుతున్న 'సాండిల్' సబ్బుని పాకెట్లోంచి తీసి సబ్బు పెట్లో ఉంచాడు ధర్మయ్య.

చల్లని వాతావరణంలో వేన్నీళ్ల స్నానం ఆహ్లాదంగా ఉంది. చెంబు, చెంబు మధ్య కూనిరాగం తీస్తున్నాడు, పర్వతాలరావు.

వీపు రుద్దుతూ రొప్పుతున్నాడుధర్మయ్య.

పర్వతాలరావుది పేరుకుతగ్గ శరీరం. పెద్దలు వదలిన ఆస్తితో అది స్వేఛ్ఛగా పెరిగిపోయింది.

ఆస్తితోబాటు పెద్దలు అతన్ని ఒంటరిగా వదిలేసి ఆకాశమార్గం పట్టేశారు.

ఇప్పుడా యింట్లో అన్నీ అతనే.

అతనికి నమ్మినబంటు ధర్మయ్య-నిజంగా ధర్మరాజే.

యజమానికి నీడ.

ఆ యింటికి మూలస్థంభంకూడా.

"టవలిచ్చి వెళ్లరా" అన్నాడు స్నానం ముగించి పర్వతాలరావు.

* * *

"ఓరి ... ఓరి ... ఏమ్మిటొా యిది ?" ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు ప. రావు.

"ఇది మా అత్తకూతురు బాబు ... చిన్నతనం నుండీ అనుకున్న సంబందం లెండి. అత్తకి ఉబ్బసంరోగం ఉంది. మొన్న రోగ బయమేసి సుళ్లోకి లాక్కొళ్ళి మూడు ముళ్ళే యించింది..."

వాడు మాట్లాడుతున్నంతసేపూ కలువ మొగ్గలా ముడుచుకుపోయి, నక్కి దాక్కుంది నర్సమ్మ.

"ఓరోరి నీ పెళ్ళానికి సిగ్గు మా జాస్తిలా ఉందే" నవ్వుతూ మూడు పదికాగితాలు తీసి "మంచి చీర కొనిపెట్టు..." అన్నాడు.

ఆనందంగా అందుకుని, పెళ్ళాన్ని ముందుకులాగి "అయ్యగార్కి దండం పెట్టేహే-" అన్నాడు.

గంగిరెద్దులా తలవంచి యాంత్రికంగా చేతులు జోడించింది.

"సర్లే వెళ్లండి. యివాళ పనికి రావద్దులే..."

ధర్మయ్య గాలిబుడగలా తేలిపోయాడు.

"వస్తా బాబూ" మరోదణ్ణం పెట్టి పెద్ద అంగలు వేస్తూ నిష్క్రమించాడు నర్సమ్మతో.

నవ్వుకున్నాడు, పర్వతాలరావు.

వాళ్ళు వెళ్లిపోయినా, అతని కళ్ళముం దింకా నర్సమ్మ సొంపులే మెదులుతున్నాయి.

"నల్ల కలువలు మాత్రం అందానికేమి తక్కువ!" అనుకున్నాడు.

*   *   *

"ఒసేయ్ నర్సమ్మా..."

"వత్తన్నా బాబూ..." చీపురు నేలమీద వదిలేసి కేక విన్పించిన వైపు వెళ్ళింది.

పర్వతాలరావు కూనిరాగం తీసేది ఒక్క 'బాత్‌రూమ్'లోనే !

"ఏంటి బాబూ" అంది అంతదూరంలో నిలబడి.

"మీ ఆయనేడీ ?" అన్నాడు. సబ్బు రాసుకున్న మొహం యిటుతిప్పి, కళ్ళు సగం, సగం తెరిచి చూస్తున్న అతనికి మోకాళ్లపైకి చీరబిగించి, లోతైన బొడ్డు కనిపించేలా పమిట వేసుకున్న నర్సమ్మ భంగిమ మతి పోగొట్టింది.

"మారికెట్టుకెళ్లాడు గదండీ" అంది లేడిలా చూస్తూ.

"అరే ... మర్చేపోయాను ... వో చిన్న పన్జెయ్యి..."

"సెప్పండి బాబూ..."

"ఈ సబ్బు తీసుకుని వీపు రుద్దు..."

సిగ్గుతో బిక్కచచ్చిపోయి నోట మాట రాక నిలబడి పోయింది.

"అదేంటే వీపు రుద్దమంటే బొమ్మలా నిలబడ్డావు ?"

ఆ కేకతో చలించి, ఎటూ తేల్చుకోలేక "నాకు సాతకాదు బాబయ్యా..." అంది చేతులు రుద్దుకుంటూ.

"చేస్తూ ఉంటే అదే వాటవుతుంది. నే చెబుతాగా రా..."

అడుగు ముందుకు వెయ్యక తప్పిందికాదు.

"గట్టిగా అదిమిరుద్దు...ఆఁ అట్లా..." గోడ మెత్తినట్లుంది నర్సమ్మకి.

"నీళ్ళుపొయ్యి..."

నర్సమ్మకంతా కొత్తగా, బెరుగ్గా ఉంది. అయిష్టంగానూ ఉంది.

"ఈ బాబేటి మరీ..." అనుకుంటోంది మనసులో.

అది ఆలోచనల్లో ఉండగానే పర్వతాల రావు గుండెలకు దాని గుండెలు తాకాయి.

అది కంగారుగా ఏదో అనేలోపుగానే "ష్ అరవకు ..." అంటూ నోరు మృదువుగా కప్పేసాడు !

నర్సమ్మ పాదాల నుండీ వణుకు పుట్టింది.

అది వెన్నులోకి పాకి, వళ్లంతా వణికించింది.

**ప్రేమిస్తే ఏమవుతుంది?**
**త్వరలో**
**కొత్త సీరియల్ కథ**

"ఈది తలుపు వెయ్యలేదు బాబూ"అంది రొప్పుతూ ...

"అదేంపని ? వెళ్లి వేసిరా..." అన్నాడు చేతులొదిలి.

అదేసందని "బతుకు జీవుడా !" అని పాదరసంలా జారిపోయింది.

*   *   *

"ఏమిట్రా ధర్మయ్యా, అలా నిలబడ్డావ్ ?" అన్నాడు పర్వతాలరావు చదువుతున్న పుస్తకం సగంమూసి.

"డబ్బు లెక్కజూసివ్వండి ... ఎల్తా" అన్నాడు ముక్తసరిగా.

ఉలిక్కిపడి "లెక్కేమిట్రా" అన్నాడు అనుమానంగా.

"అదంతేనండి... నేనియ్యాల్నుండీ పనోదులు కుంటున్నా... యింకెవర్నైనా జూసుకోండి..." విసురుగా అన్నాడు.

పర్వతాలరావుకి సంగతి అర్థమయింది ! కానీ—తనుగా బయటపడ దల్చుకోలేదు.

"ఎందుకని మానేస్తున్నావ్ ?" వీలయినంత తాపీగా అడిగాడు.

వాడు కోరచూపులు చూసేడు.

ఆ కళ్లల్లో ఎర్రదనం కెంపురాయిలా మెరిసింది.

'వీడిన్నాళ్ళూ పిల్లిఅనుకున్నాను...కాదు మెత్తనిపులి సుమా' అనుకున్నాడు పర్వతాలరావు.

"చెప్పు—ఎందుకు పని మానెయ్యాలనుకుంటున్నావ్ ?" మళ్లీ అడిగేడు.

"ఏయ్ నరిసీ ... రాయే లోపలికి ..." గుమ్మంవైపు చూస్తూ అరిచేడు, ధర్మయ్య.

అంతవరకు తెరచాటున ఉన్న నర్సమ్మ తప్పటడుగులు వేస్తూ తల దించుకుని లోపలికొచ్చింది.

"సెప్పండి... యిది మీ కళ్లకి నంజలా కన్పిస్తోందా ? పేదోల్లంటే పైసలకి కడుపమ్ముకుంటారేగానీ, వళ్లమ్ముకోరు దొరా... నీ అసంటోడి కాడ యిన్నాల్లూ పన్జేసినందుకే సిగ్గయితాంది..."

వంట్లో నెత్తురంతా చల్లబడినట్లు ఫీలయ్యాడు పర్వతాలరావు.

"చూడొరేయ్ ధర్మయ్యా..." సర్ది చెప్ప బోయేడు.

"వొద్దొద్దు...మీరింకేమీ నాకు సెప్పొద్దు —పైసలిచ్చెయ్యండి...నేనెల్లిపోతా..."

"పైసలు నీకెంత రావాలనుకుంటున్నావ్ ?"

"ఎంతేముందీ ? నేను నెలకి యాభై రూపాయలు చొప్పున ఆరేళ్లనుండీ దాచిన దెంతైతే అంత..."

"అదంతా యిచ్చితీరాలని ఎక్కడుంది?"

"నా ఆడదాని మీద సెయ్యేసినోళ్లు అంతమాటంటారని తెల్సు... అందుకే దీన్ని తీసుకొచ్చా..." తళుక్కుమంది కత్తి !

పర్వతాలరావ్ బెదురుతూ ఓటమిగా చూసేడు.

